మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 7 నవంబరు 2024 పేజీలు 8

# ఇంటింటి సర్వే తప్పులు లేకుండా చేపట్టాలి

## - కలెక్టర్ సిక్త పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు బుధవారం నారాయణపేట మండలంలోని జాజాపూర్ తో పాటు ధన్వాడ మండల కేంద్రంలో సర్వే జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా సర్వే జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఎన్యుమరేటర్లు సర్వే చేస్తున్న ప్రక్రియను ఆమె పర్యవేక్షించారు. నారాయణపేట మండలం లోని జాజాపూర్ లో రెండు ఇళ్లు, ధన్వాడ మండల కేంద్రంలో మరో రెండు ఇళ్లల్లో కొనసాగుతున్న సర్వేను క్షుణ్ణంగా ఆమె పరిశీలించి, ఏమైనా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయా? అని ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఇళ్ల కు స్టిక్కర్లు వేయడం పూర్తవుతుందని అడిగారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటలలోపు ప్రజలు ఇళ్ల వద్దే ఉంటారని, ఆ సమయం లో సర్వే సజావుగా కొనసాగే అవకాశం ఉందని అధికా రులు కలెక్టర్ కు విన్నవిం చారు. సమయ అనుకూల తను బట్టి అందుబాటులో ఉన్న ఎన్యుమరేటర్ల సర్వే చేపట్టాలని ఆమె సూచించా రు. ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు ఇండ్లను సందర్శించి, స్టిక్కర్లు వేసి ఇండ్ల జాబితా రూపొందించడం జరుగుతుం దని అనంతరం ఈనెల 9 నుంచి సర్వేకు ప్రభుత్వం రూపొందించిన 75 కాలాంశా లలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి బ్లాక్ లో సర్వే మొదలు పెట్టాలని, సర్వే గురించి గ్రామాల్లో టామ్ టామ్ వేయించాలన్నారు. ఎన్యూ మరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటికీ స్టికర్లు వేయాలని సూచించా రు. సర్వేలో భాగంగా ఇళ్లకు వేస్తున్న నంబర్లను సరిగా వేయాలన్నారు. కాగా సమగ్ర సర్వే కు వివరాలు ఇచ్చేందు కు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదార్ పాస్ బుక్ వాటి వి సిద్ధంగా ఉంచుకొని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహక రించాలని కోరారు. సర్వే ఫారంలో పూర్తి వివరాలను నింపి, ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. డేటాను నమోదు చేయడానికి అవసరమైన కంప్యూటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని, సర్వే ఫారాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా జాగ్రత్తగా భద్రపరచాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి మొగులప్ప,నారాయణపేట ఎంపీడీవో వినోద్, ధన్వాడ ఎంపీడీవో సాయి ప్రకాష్, తహసీల్దార్ సింధుజ, మండ ల ప్రత్యేక అధికా రులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్



వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు బుధ వారం మదనాపురం మండల పరిధిలోని బాలకిష్టాపూర్, ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఖానా పూర్, అమరచింత మున్సిపా లిటీలోని 8వ వార్డుల్లో సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా సర్వే జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఎన్యుమరేటర్లు సర్వే చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి బ్లాక్‌లో సర్వే మొదలు పెట్టాలని, సర్వే గురించి గ్రామాల్లో టామ్ టామ్ వేయించాలన్నారు. ఎన్యుమరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటికీ స్టికర్లు వేయాలని సూచించారు. సర్వేలో భాగంగా ఇళ్లకు వేస్తున్న నంబర్లను సరిగా వేయాలన్నారు ఆత్మకూరు మున్సిపాలిటీ లో ఎన్ని బ్లాక్స్ ఉన్నాయని కలెక్టర్ ప్రశ్నించగా, 31 బ్లాక్స్ ఉన్నాయని, వాటిలో 26 బ్లాక్స్ కి టీచర్లు ఎన్యుమరేటర్లుగా ఉన్నారని మునిసిపల్ కమీషనర్ బదులిచ్చారు. టీచర్లను పాఠశాల సమయం అయిపోయిన తర్వాతే సర్వేలో పాల్గొనాలని సూచించారు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, తహసీల్దార్ చాంద్ పాషా, మునిసిపల్ కమిషనర్లు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# వైభవంగా శ్రీ కురుమూర్తి స్వామి అలంకారోత్సవం



ఆత్మకూర్, మేజర్‌న్యూస్: శ్రీకురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి అలంకారోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ఎస్‌బిఐ ప్రత్యేకలాకర్‌లో భద్రపరిచిన స్వామివారి ఆభరణాలకు మక్తల్, దేవరకద్ర ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, జి మధుసూదన్ రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి,మాజీ ఎమ్మెల్యేలు కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, దేవస్థానం కమిటీ చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివసత్తుల పూనకాలు, చిన్నారుల కోలాటాలు, మేళతాళాలు, భజనలు, బాణసంచ పేలుళ్ల మధ్య, వేలాది మంది భక్తులు వెంటరాగా స్వామివారి ఆభరణాలను సాంప్రదాయం ప్రకారం గాడి వంశానికి చెందిన గాడి లక్ష్మణ్, గాడి బాలరాజులు స్థానిక పరమేశ్వర స్వామి చెరువు కట్ట వరకు ఊరేగించారు. అక్కడ స్వామి వారి ఆభరణాలతో శివుడికి పూజలు చేసిన అనంతరం పోలీస్ బందోబస్తు మధ్య మదనపురం మండలం కొత్తపల్లి, దుప్పల్లి మీదగా చిన్న చింతకుంట మండలం అమ్మపురం గ్రామంలోని రాజసంభూపాల్ ఇంటికి చేర్చారు. ఆనవాయితీ ప్రకారం అక్కడ శ్రీ రాజ సోంభోపాల్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అక్కడినుంచి ఆభరణాలను నంబి వంశస్థులు స్వామివారి ఆభరణాలను కురుమూర్తి స్వామి కొండపై తలపై ఊరేగించారు. దీంతో కాంచనగృహ స్వర్ణకాంతుల తో సంతరిం చుకుంది. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు కేశం నాగరాజు గౌడ్, రహమతుల్లా, టిఆర్ఎస్ నాయకులు రవి కుమార్ యాదవ్, భూషణ్ గౌడ్, బిజెపి నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# సర్వేలో తప్పులు దొర్లకుండా అతి జాగ్రత్త వహించాలి

## - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్: ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వే కు సంబంధిత అధికా రులు తప్పులు దొర్లకుం డా అతి జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సూచించారు. గద్వాల పట్టణంలోని నల్లకుంట, వీవర్స్ కాలనీ, వడ్ల వీధి, అలాగే ధరూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇంటింటి సర్వే కోసం ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా మొత్తం 1126 ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక వంట గది ఆధారంగా ఒక కుటుంబంగా భావించి సర్వే నిర్వహించాలని, అంతేగాక పెళ్లిళ్లు అయినప్పటికీ అందరూ ఒకే గృహంలో ఉన్నట్లయితే ఒకే కుటుంబంగా లెక్కించాలని ఎన్యుమేరేటర్ లకు కలెక్టర్ సూచించారు. ఖాళీగా ఉన్న గృహాలకు కూడా వెకెంట్ అనే స్టిక్కర్ తప్పనిసరిగా వేయాలన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఈ నెల 6, 7, 8, తేదీలలో మూడు రోజుల పాటు హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఈ నెల 9వ తేదీ నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని వివరించారు. గ్రామ కార్యదర్శులు అంగన్వాడీలతో పాటు ఉదయం తమ విధులు నిర్వహించుకున్న అనంతరం ఎస్జిటి లు కూడా మధ్యాహ్నం నుండి సర్వేలో పాల్గొంటున్నారని అన్నారు. సర్వే బృందానికి నిర్ణీత సమాచారాన్ని అందజేస్తూ, జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతానికి అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు

## సీఎం సహాయ చెక్కులు అందజేత



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల టౌన్ 18వ వార్డ్ కు చెందిన రాధకు చికిత్స నిమిత్తం సీఎం సహనిది రూ .20వేలు మంజూరైంది. ఇందుకు సంబంధించి చెక్కును గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల పిఏసీఎస్ చైర్మన్ సుభాన్, కౌన్సిలర్ నరహరి గౌడ్, నాయకులు వంట భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఐక్యమత్యంగా పనిచేసి మాణిక్యరావు ఠాక్రేను గెలిపించుకుందాం

### - దిగ్రాస్ ఎన్నికల ప్రచారంలో వనపర్తి ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు ఐక్యమత్యంతో పనిచేసి దిగ్రాస్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి మాణిక్ రావు ఠాక్ రే ను గెలిపించుకుందామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎం పీ సంజయ దేశముఖ్ పవన్ జైస్వాల్ నీ మర్యాదపూర్వక కంగా కలిశారు , ఈ సందర్భంగా వారు ఇరువురు దీగ్రస్ నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులపై చర్చించారు ఎన్నికల ప్రచారానికి కేవలం 15 రోజులే మిగిలి ఉందని వ్యూహాత్మక ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మాణిక్ రావు ఠాక్రే భారీ మెజారిటీతో గెలిపించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ పెద్దలు, శివసేన పార్టీ పెద్దలు ఉద్ధౌఠాక్రే, ఎన్ సీ పీ పార్టీ పెద్దలు శరద్ పవర్ మండల నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేలో తప్పులు లేకుండా చూడాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**అమరచింత, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వేను ఎలాంటి తప్పులు లేకుండా చేయాలని ఎన్యుమారేటర్స్ కు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం అమరచింత మున్సిపాలిటీ లోని ఎనిమిదవ వార్డులో జరుగుతున్న సమగ్ర ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదర్శ సురభి మాట్లాడుతూ ప్రతి ఇంటిలోని కుటుంబ సభ్యుల వివరాలను పారదర్శంగా ఉండేటట్లు నమోదు చేయాలని ఎన్యుమరేటర్స్ కు ఆదేశించారు. సమగ్ర కుటుంబ సర్వేను చేసిన అనంతరం ప్రతి ఇంటికి స్టిక్కర్లు వేయాలని సూచించారు. సర్వేలో భాగంగా ఇళ్లకు వేస్తున్న నంబర్లను సరిగా వేయాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని, ప్రజలందరికీ సమగ్ర సర్వేపై అవగాహన కల్పించేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, తహసిల్దార్ రవికుమార్, పుర కమిషనర్ నూరుల్ నజీబ్, ఎంపీడీవో శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## లంబాడ సోదరులు కుల గణన సర్వేలో "గోర్ బోలి"భాషను నమోదు చేసుకోవాలి

### - మాజీ వార్డ్ మెంబర్ దేవమ్మ గోపాల్ నాయక్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కిషన్ గూడ గ్రామ పంచాయతీకి చెందిన మాజీ వార్డ్ మెంబర్ దేవమ్మ గోపాల్ నాయక్ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో లంబాడి గిరిజన మాతృభాష అయినా గోర్ బోలిని సర్వేలో సీరియల్ నెంబర్ 10 లో 4 నెంబర్ లంబాడి/బంజారా భాష గోర్ బోలిని ఖచ్చితంగా నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ల

# నేడే దున్నపోతులతో యాదవులు సదర్ విన్యాసాలు

### - ప్రజలు అధిక సంఖ్యల హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఉత్సవ కమిటీ చైర్మన్ పుట్టల మహేష్ యాదవ్



**బాలానగర్ మేజర్ న్యూస్ :** అందంగా అలంకరించిన దున్నపోతులతో యువకులు కుస్తీ పట్టడం సదర్ సమ్మేళన కార్యక్రమాన్ని బాలనగర్ మండల కేంద్రంలో గురువారం సాయంత్రం నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ చైర్మన్ పుట్టల మహేష్ కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాదవులు ప్రతి యేటా దీపావళి సందర్భంగా సదర్ సమ్మేళనం జరుపడం అనవాయితీ అని, యాదవులు మాత్రమే సదర్ ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ పండుగను తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ముందుగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వివరించారు. నవంబర్ 7 గురువారం సాయంత్రం ఐదు గంటలకు బాలనగర్ మండల కేంద్రంలోని అంగడి బజార్ లో గల పెట్రోల్ బంక్ సమీపంలో పెద్ద ఎత్తున సదర్ ఉత్సవాలను యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి యాదవ సోదరులు, వివిధ గ్రామాల ప్రజలు ప్రముఖులు అందరు హాజరై విజయవంతం చేయాల్సిందిగా మహేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు నరసింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయొద్దు : అచ్చంపేట నగర కార్యదర్శి శంతన్




**అచ్చంపేట మేజర్న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నగర్ అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పట్టణ కార్యదర్శి శాంతన్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 7500 కోట్ల స్కాలర్షిప్స్ ,మరియు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని, తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వపాలనలో విద్యార్థుల చదువుల గురించి ఆలోచించకుండా విద్యా వ్యవస్థను ఏ విధంగా నిర్లక్ష్యం చేసిన తప్పులను రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా అదే తప్పును పునరావృతం చేస్తుందని అన్నారు. సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 7,500 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ఈ రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు, ఒకవైపు రియంబర్స్మెంటు బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలో నడపలేని స్థితిలో ఉన్నామని ప్రైవేటు యాజమాన్యాలు మొర పెట్టుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు కాబట్టి 7500 కోట్ల స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఏబీవీపీ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుందని అని తెలిపారు. ఫీజు రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి, మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుంది. ఇటు యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది విద్యార్థులు డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు వెళ్ల లేక మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయని. ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదు అని అన్నారు .ఉన్న విద్యాలయాలను విద్యావ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ యూనివర్సిటీలు అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుందని తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదని అన్నారు. ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ లోనే అవగతం అవుతుంది. సంవత్సరాల తరబడి అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న, అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు. ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విద్యార్థుల యొక్క హక్కు అని జ్ఞప్తికి తెచ్చుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్, వంశీ,కమల్ ,వరుణ్,హేమంత్, క్రిష్, అర్జున్, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలి

### - డాక్టర్ రాచాల రష్మిక రెడ్డి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి సుబ్బారెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఉదయం జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బిసి ఏ, బి, మరియు బాలుర కళాశాల వసతి గృహంలో విద్యార్థులకు కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ రాచాల రష్మిక రెడ్డి, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా నీరు నిలువకుండా చూసుకోవాలని అన్నారు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా అవసరమని విద్యార్థులు భోజనానికి ముందు తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవాలని అన్నారు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులైన మలేరియా టైఫాయిడ్ చికెన్ గున్యా డెంగ్యూ మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు చలి జ్వరం సంబంధించిన లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ రాచాల రష్మిక రెడ్డి, వైద్య సిబ్బంది, వసతి గృహ సంక్షేమ అధికారులు ఎస్. అంజనేయులు, ఎస్. నరేందర్ రెడ్డి వసతి గృహ సిబ్బంది వైద్య సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గండీడ్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దళారులకు అమ్ముకొని మోసపోవద్దని గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి అన్నారు. బుధవారం వెన్నచేడ్,చిన్న వార్వాల్,రుసుంపల్లి,కొంరెడ్డిపల్లి, ఆశి రెడ్డిపల్లి, మన్సూర్ పల్లి, కొండాపూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవన్న,పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఏపీఎం బాలకృష్ణ,మాజీ సర్పంచులు అనంత లక్ష్మారెడ్డి, బోయిని గోపాల్, శిరీష, మాజీ పిఎసిఎస్ చైర్మన్ చిన్నయ్య,శంకరయ్య,పులిందర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, తిరుపతయ్య, దస్తయ్య, డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## బి.జె.పి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

### - బిజేవైయమ్ జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల పరిధిలో బిజేపి సభ్యత్వ నమోదుకు గ్రామాలలో విశేష స్పందన వస్తుందని ఆ పార్టీ యువమోర్చ జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి తెలిపారు. మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో గ్రామ బూత్ అధ్యక్షులు భీమయ్య ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీ చేస్తున్న నిస్వార్ధ సేవ పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు సబ్సిడీ సిలిండర్లు ఉచిత రేషన్ అందిస్తున్నారు. మోడీ చేసే ప్రతి సంక్షేమ ఫలాలు ఆయుష్మాన్ భారత్ కార్డులు కావచ్చు, బీదలకు ఇన్సూరెన్సులు కావచ్చు ఆయన చేసిన ప్రతి పథకం ప్రతి మారుమూల గ్రామాలకు చేరుతున్నాయని, కార్యక్రమలకు ఆకర్షితులై సభ్యత్వ నమోదులు అవుతున్నాయి. ఇంకా మిడ్జిల్ మండల కేంద్రంలో బి.జె.పి బలోపితానికి నిరంతరం పనిచేస్తాము అన్నారు. ఈ కార్యక్రమములో శ్రీకాంత్, శ్రీశైలం, ఆంజనేయులు, రాములు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కురుమూర్తి స్వామి అలంకారణోత్సవం ఊరేగింపు



**మదనాపురం మేజం ౕన్యూస్:** పేదల కురు మూర్తిగా పేరుగాం చిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆత్మ కూరుఎస్బిఐ బ్యాంకు నుండి కొత్తపల్లి, దుప్పల్లి, అమ్మాపూర్ గ్రామాల్లో స్వామి వారి ఆభరణాలు (అలంకారం) ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. అలంకారం కు సంస్థానాధీశులు రాజా సోం భూపాల్ నివాసంలో నిర్వహించిన పూజలో పాల్గొన్న దేవరకద్ర శాసనసభ్యులు మధుసూధన్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొత్త అరవింద్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వడ్డే రాములు, హనుమాన్ రావు, మాజీ ఎంపిటిసి కురుమన్న, మాజీ సర్పంచ్ కొండన్న యాదవ్ పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే ను ప్రజలు సహకరించాలి : ఎంపీడీవో ఆంజనేయులు



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ,ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, ఉద్యోగ సమగ్ర కుటుంబ సర్వే కుల గణనకు పూర్తి స్థాయిలో ప్రజలు సహకారం అందించాలని ఎంపీడీవో ఆంజనేయులు కోరారు. బుధవారం కులగణన లో భాగంగా ఇంటింటికి స్టిక్కర్లు అంటించే కార్యక్రమం మండలంలోని వివిధ గ్రామాలలో ముమ్మరంగా సాగుతున్నది.అప్పాయి పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కుటుంబ సర్వేకు ప్రజలను సమాయత్తం చేస్తూ స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆంజనేయులు మాట్లాడుతూ నేటి నుంచి ఈనెల 8 వరకు మూడు రోజులపాటు ఇండ్ల జాబితా నమోదు (హౌస్‌లిస్టింగ్) కార్యక్రమం చేపడుతారని తెలిపారు. గ్రామ పంచాయతీ పేర్లను కోడ్ రూపంలో సేకరిస్తారన్నారు. వార్డు నంబర్, ఇంటి నంబర్, వీధి పేరు కూడా హౌస్ లిస్టింగ్‌లో నమోదు చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటిస్తారని తెలిపారు. ఈ నెల 9 నుంచి ప్రభుత్వం ముద్రించిన ఫార్మాట్‌లో కుటుంబ వివరాలను ఎన్యూమరేటర్లు సేకరించి నమోదు చేస్తారన్నారు. అందులో 56 ప్రధాన ప్రశ్నలు,19 అనుబంధ ప్రశ్నలు కలిపి మొత్తం 75 ప్రశ్నలకు సంబంధించిన సమాచారం సేకరిస్తారన్నారు. పార్ట్-1, పార్ట్-2 కింద 8 పేజీల్లో ఆయా వివరాలను ఎన్యూమరేటర్లు నమోదు చేస్తారని వెల్లడించారు. కాగా ప్రతి ఒక్క కుటుంబ యజమాని ఎన్యూమరేటర్‌కు సరైన సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సర్వేలో కిరాయిదారులు వారు ప్రస్తుతం ఉన్న ఇంట్లో కానీ, వారి స్వగ్రామంలో కానీ సర్వే చేయించుకోవచ్చున్నారు. ఉపాధి కొరకు వేరే ప్రాంతాల్లో ఉంటే నమ్మకస్థులు లేదా బంధువుల ద్వారా కుటుంబ వివరాలు ఎన్యూమరేటర్‌కు తెలపాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అప్పాయి పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణనలో భాగముగా కులం దగ్గర ముదిరాజ్‌గా నమోదు చేయించాలి

### - నీరటి నరసింహనాయుడు ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోనీ ముదిరాజ్ భవన్ దగ్గర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మరియు ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నీరటి నరసింహనాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ యువత రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆంజనేయులు ముదిరాజ్ పాల్గొని ,మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బీసీ కుల గణన లో ముదిరాజ్ బంధువులందరూ వృత్తి దగ్గర మత్స్యకారులమని, కులం ఆప్షన్ దగ్గర ముదిరాజ్ అని వచ్చిన అధికారులతో స్పష్టంగా నమోదు చేయించాలని, ఇలా చేయించడం వలన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ ల జనాభా ఎంత ఉందని రాష్ట్ర ప్రభుత్వం దగ్గర అధికారికంగా ఉంటుందని, ఇలా ఉండటం వలన భారత రాజ్యాంగ ప్రకారంగా జనాభా లెక్కల ప్రకారం,మనకు రావాల్సిన హక్కులు, రిజర్వేషన్, ముదిరాజ్ కార్పొరేషన్ కి రావాల్సిన నిధుల గురించి స్పష్టంగా ప్రశ్నించగలుగుతాము అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కావలి నరహరి ముదిరాజ్ ,మత్స్య పారిశ్రామిక ధన్వాడ ఉపాధ్యక్షులు సంద బాల్ నర్సన్న ముదిరాజ్, మత్స్య పారిశ్రామిక కార్యదర్శి జి. నరసింహులు ముదిరాజ్, డైరెక్టర్లు వల్కే ఆనంద్ ముదిరాజ్, నీరటి అశోక్ ముదిరాజ్, ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్, నీరటి శివ ముదిరాజ్ , నీరటి బాబా ముదిరాజ్, మూలింటి రామచందర్ ముదిరాజ్, బిజారం బాలయ్య ముదిరాజ్, ఉట్కూర్ చంద్రయ్య ముదిరాజ్, చింతకాయల బాలయ్య ముదిరాజ్, సాయిబాబా ముదిరాజ్, మణిగిరి శ్రీనివాసులు ముదిరాజ్, పోలపొల్ల వెంకట్ రాములు ముదిరాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మక్తల్‌లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి : అంబేద్కర్ యువజన సంఘం.అధ్యక్షులు పృథ్వీరాజ్




**మక్తల్ మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలో దాదాపుగా 70మందికి పైగా ఉన్న డయాలసిస్ పేషెంట్లు డయాలసిస్ చేసుకోవడానికి అనేక ఇబ్బందులకు ఓర్చుకొని నారాయణపేట, మహబూబ్ నగర్ వంటి పట్టణాలకు వెళ్లడం జరుగుతున్నందున వెంటనే మక్తల్ లో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ మాట్లాడుతూ గ్రామాల నుండి నేరుగా నారాయణపేట, మహబూబ్‌నగర్ వంటి పట్టణాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో మండల కేంద్రాలకు వచ్చి అక్కడి నుండి డయాలసిస్ సెంటర్లకు వెళ్లి డయాలసిస్ చేసుకుని తిరిగి రావాలంటే తీవ్రవేతనకు గురవుతున్నారు. వీరంతా వారానికి కనీసంగా మూడుసార్లు డయాసిస్ చేసుకోవాల్సి ఉండటంతో కనీసంగా చార్జీలకు కూడా డబ్బులు లేక డయాలసిస్ చేసుకోలేక వాళ్ళ ఇళ్ల దగ్గరే ఉండిపోతున్నారు. ఇలా దూరంగా ఉన్న నారాయణపేట మహబూబ్‌నగర్ వంటి పట్టణాలకు వెళ్లి డయాలసిస్ చేసుకోవడానికి కుటుంబం మొత్తం వారం పొడవునా అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటూ అప్పులు చేసి డయాలసిస్ చేసుకోవడం కోసం వెళ్లడం జరుగుతుంది.అని తీసుకున్న అప్పులను తిరిగి కట్టలేక మళ్లీ డయాలసిస్ చేసుకోవడానికి వెళ్లలేక కుటుంబానికి భారమై అర్ధాంతరంగా, అనివార్యంగా తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. దీంతో వారి పిల్లలు రోడ్డున పడి అనాదాలుగా మిగిలిపోతావున్నారు. ఇలాంటి పరిస్థితులలో రాష్ట్రంలో దాదాపు 30 మందికి తగ్గకుండా డయాలసిస్ పేషెంట్ల ఉన్న నియోజకవర్గంలో ఒక డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వంలోని వైద్య ఆరోగ్యశాఖ నుండి ఆదేశాలు వచ్చిన క్రమంలో అందుకు తగ్గ అన్ని అర్హతలు అప్పుడే ఉన్నప్పటికీ గత పాలకుల నిర్లక్ష్యం వలన మక్తల్ నియోజకవర్గంలో డయల్ సెంటర్ ఏర్పాటు కాలేదు. ఇపుడు కొత్తగా వచ్చిన పాలకులు కూడా డయాలసిస్ సెంటర్ ఏర్పాటులో అదే నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు అని అన్నారు. మరోపక్క ప్రతి రెండు నెలలకోసారి ప్రతి మూడు నెలలకోసారి కొత్త డయాలసిస్ సెంటర్లు వైద్య ఆరోగ్య శాఖ వారి చేత అప్రూవల్ అవుతూనే ఉన్నాయి. అందులో 20 మందికి కంటే తక్కువ డయాలసిస్ పేషంట్లు ఉన్న కొన్ని ప్రాంతాలలో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు అవుతుండటం గమనార్హం. కానీ మన మక్తల్ లో మాత్రం పాలకుల నిర్లక్ష్యం వలన, ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోని తీరు వలన అన్ని అర్హతలు ఉన్న మక్తల్ నియోజకవర్గంలో మాత్రం డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయకపోవడం వలన ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటూ వారి కుటుంబాలు రోడ్డు పాలు అవుతున్న దారుణమైన దయనీయ పరిస్థితి ఉన్నదని అన్నారు. గత మార్చి నెలలోనే అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కు, స్థానిక ఎమ్మెల్యే కు వినతి పత్రాలు అందజేసినప్పటికీ మక్తల్ లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కాలేదు. కాబట్టి పేద ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోని పాలకులు ప్రభుత్వ యంత్రాంగం వారి మరణానికి బాధ్యత వహించాల్సిందేనని మక్తల్ లో వెంటనే 15 రోజులలో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు.లేనియెడల నిరాహార దీక్షలకు పిలుపునిచ్చి ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు వెంకటేష్, పోలప్ప, రామకృష్ణ, జగ్గలి రవికుమార్, మద్దిలేటి, రామకృష్ణ, కుమ్మరి కిష్టప్ప, ఎండి కలీం, లోకే తేజ వర్ధన్, ఆడం రాకేష్, జగ్గలి రమేష్, జుట్ల రామచందర్,కట్టెం సురేష్, శ్రీహరి బ్యాగరి, ముదుమాల్ మహాదేవప్ప, మాలె కట్టే శ్రీనివాస్, కుర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైక్య పోటీలకు కొండాపూర్ గిరిజన గురుకులం విద్యార్థులు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ఈనెల 8 నుండి 10 వరకు తెలంగాణ వివిధ జిల్లాలో వివిధ క్రీడ అంశాలలో జరిగే 68వ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైక్య పోటీలలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా గద్వాల్ జోగులాంబ జోన్ తరపున పాల్గొనుటకు గాను స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో చదువుతున్న వివిధ క్రీడాంశాలలోని క్రీడాకారులు ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్ కోచ్ డా. రామ్మోహన్ గౌడ్ తెలిపారు వీరి ఎంపిక పట్ల ప్రిన్సిపల్ రాజారాం వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ సాంబయ్య నాయక్ పిఈటి ఆంజనేయులు ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## సర్వేలో ముమ్మరంగా మండల అధికారుల పర్యవేక్షణ : ఎంపీడీవో శ్రీనివాసరావు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దేవరకద్ర మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పెద్దరాజమూర్ గోపనపల్లి గుడిబండ ఇంక ఇలా తదితర గ్రామాలలో ఇంటి ఇంటి సమగ్ర సర్వేను పగడ్బందీగా చేపట్టాలని మండల అధికారులు ముమ్మారంగా సర్వేలో భాగంగా పాల్గొన్నారు దేవరకద్ర ఎంపీడీవో శ్రీనివాసరావు.అగ్రికల్చర్ ఏవో. రాజేంద్ర అగర్వాల్. రెవెన్యూ డిపార్ట్మెంట్. నా అధికారులు కలిసి సర్వేలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర సర్వే గ్రామాలలో 150 మందికి ఒకరిని ఏర్పాటు చేశామని సర్వేకు సంబంధించి యజమాని పేరుతో పాటు కుటుంబము కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయాలని ప్రతి ఇంటి యజమాని కుటుంబానికి వెళ్లి సర్వే స్టిక్కర్లను ఇండ్లకు అంటించాలని కోరారు. కుటుంబం సంబంధించిన ఆధారుకాలు ఎలాంటి.వి జిరాక్స్ అవసరం లేదని ఇంటికి సంబంధించిన వివరాలు పూర్తిగా చెప్తే చాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు గోపనపల్లి సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి కే శ్రీనివాసులు అంగన్వాడి టీచర్ నవిత రాజు కాంగ్రెస్ నాయకులు అమరేశ్వర్ రెడ్డి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి కెవిఎన్ రెడ్డి



**వంగూర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక రాజకీయ విద్య ఉపాధి ఉద్యోగ సమగ్ర కుటుంబ సర్వే కులగననకు పూర్తిస్థాయిలో ప్రజలు సహకారం అందించాలని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కే వి ఎన్ రెడ్డి కోరారు. బుధవారం కులగణన సర్వేలో భాగంగా మండల కేంద్రంలో వ్యవసాయ కమిషన్ మెంబర్ కెవిఎన్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి శ్రీ గెలవలాంబమాత ఆలయంలో పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ముద్రించిన ఫార్మాట్లో కుటుంబ వివరాలను ఎ న్యూమరేటర్లు సేకరించి నమోదు చేస్తారన్నారు. ప్రతి కుటుంబ యజమాని ఎన్యుమరేటర్లకు సరైన సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది అని తెలిపారు. అధికారులు ప్రతి కుటుంబ వివరాలు తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ భీమయ్య ఎంపీడీవో విజయభాస్కర్ తాసిల్దార్ మురళీమోహన్ డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ ఏ ఎస్ ఓ గోవర్ధన్ పంచాయతీ కార్యదర్శి రమేష్ సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డిఎం ఇర్ఫాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

**- అవకతవకలపై ఇప్పటికే రెండు సార్లు సస్పెండ్, అయినా మారని తీరు.. వనపర్తిలోనూ అవినీతి జోరు..**
**- ప్రభుత్వం బదిలీ చేసినా ఉత్తర్వులు బేఖాతరు.. నిబంధనలకు విరుద్ధంగా విధులు..**
**- బిసి పొలిటికల్ జెఏసి ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డిఎం ఇర్ఫాన్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి అతనిపై కఠిన చర్యలు చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసిచైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇర్ఫాన్ పనిచేసిన ప్రతి చోట అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయని, ఆయన అవకతవకలపై ఇప్పటికే రెండు సార్లు సస్పెండ్ అయ్యారని, అయినా తీరుమార్చుకోకుండా వనపర్తిలోనూ అవినీతి జోరు కొనసాగిస్తున్నారన్నారు. ఆయనను ప్రభుత్వం ఇటీవలే బదిలీ చేసినా ఉత్తర్వులు బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. కొత్త అధికారిని రానివ్వకుండా అవినీతి సొమ్ముతో ఉన్నతాధికారులను మచ్చిక చేసుకుని ఆటలు ఆడుతున్నాడనిమండిపడ్డారు. డీఎంగా చేసిన వ్యక్తికే అనుభవం లేదని వంకలు పెడుతూ పొంకనాలు కొడుతున్నారని, పనిచేసిన ప్రతీ చోటా.. అయితే సస్పెన్షన్ లేకపోతే నోటీసులు అందుకున్న చరిత్ర ఇర్ఫాన్ కు ఉందని, ఇక్కడ మిల్లర్లతో కుమ్మక్కు అయ్యి.. బదిలీ అయినా వెళ్లకుండా నాటకాలు ఆడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బుల కోసం మిల్లర్లను కూడా ఒత్తిడికి గురి చేస్తున్నట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయని, కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ కు ఈ తతంగం తెలియడం లేదా అని ప్రశ్నించారు. అదిలాబాద్ జిల్లాలో గోదాం ఇంచార్జిగా ఉండి అవకతవకలు చేస్తే మొదటిసారి సస్పెండ్ చేశారని, వరంగల్ రూరల్ జిల్లాలో మళ్ళీ అవినీతికి పాల్పడితే రెండవసారి సస్పెండ్ చేశారన్నారు కామారెడ్డిలో రైస్ మిల్ పెట్టి దాదాపు 40 ఎసికెల (4కోట్ల రూపాయల) ధాన్యం బంకర్ కింద దాచిపెడితే విచారణ జరిపిన అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారని, ఈ విషయంలో క్రిమినల్ కేసు కూడా నమోదు చేసినట్లు సమాచారం ఉందన్నారు అక్కడి నుండి వికారాబాద్ జిల్లాకు బదిలీ చేస్తే లాంగ్ లివ్ పెట్టి అక్కడ రిలీవ్ కాకుండానే నిబంధనలకు విరుద్ధంగా వనపర్తిలో జాయిన్ అవ్వడమే కాకుండా విధులు నిర్వర్తిస్తూ జీతం తీసుకుంటున్నాడని దీనిపై కూడా విచారణ జరుగుతుందన్నారు.గతంలో ముదిరెడ్డిపల్లి ఐజి గోదాముల్లో 28 ఎసికెల బిఆర్ఎల్ స్టాక్ మరియు జడ్చర్ల %×+% గోదాముల్లో 27 ఎసికెల బిఆర్ఎల్ స్టాక్ బియ్యాన్ని హెడ్ ఆఫీస్ నుంచి అధికారులు వచ్చి రిజెక్ట్ చేసి వాటిని రీప్లేస్ చేయాలని చెప్పారన్నారు.ఆయన వచ్చాక ఆ బియ్యాన్ని రీప్లేస్ చేయకుండా మిలర్లతో డబ్బులు తీసుకుని వేరే జిల్లాకు పంపించడం జరిగిందన్నారు.వనపర్తి జిల్లాలో గోదాములు ఖాళీగా ఉన్నప్పటికి స్వప్రయోజనాల కోసం షాద్ నగర్ లో గోదాములు లీజుకు తీసుకుని అవినీతికి పాల్పడటం జరిగిందన్నారు. ఆయన వనపర్తికి వచ్చిందే దొడ్డి దారిన అని, పనిచేస్తుందే అక్రమంగా అయినా ఇక్కడి నుండి ఆయనను రిలీవ్ చేయకుండా కొనసాగించడం సమంజసం కాదన్నారు. అవినీతి అధికారి ఇర్ఫాన్ గారిపై వెంటనే చర్యలు తీసుకోకపోతే అతనిపై సివిల్ సప్లయ్ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఫిర్యాధు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్ గౌడ్, మహిందర్ నాయుడు, శివ శంకర్, మ్యాదరి రాజు, నాగరాజు గౌడ్, రామన్ గౌడ్, రమేష్ ,సత్యన్న, అల్వాల కృష్ణయ్య, మధుసూదన్, రాజు, అశోక్, సత్తూర్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కురుమూర్తి స్వామి పట్టు వస్త్రాల ఊరేగింపు



**అమరచింత, మేజర్ న్యూస్:** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం అమరచింత మున్సిపాలిటీలోని పద్మశాలీలు తయారుచేసిన పట్టు వస్త్రాలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీకురుమూర్తి స్వామి అలంకార ఉత్సవంను పురస్కరించుకుని స్వామి వారికి సమర్పించే పట్టు వస్త్రాలకు శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో వేద పండితులచే పూజలను నిర్వహించారు. ప్రతి ఏటా కురుమూర్తి స్వామికి సమర్పించే పట్టు వస్త్రాలను ప్రత్యేకంగా పద్మశాలీలు భక్తిశ్రద్ధలతో, నియమ నిష్టలతో ఉండి పట్టు వస్త్రాలను తయారు చేసి స్వామివారికి సమర్పించే సాంప్రదాయం వస్తున్నది. అందులో భాగంగానే కురుమూర్తిస్వామికి సమర్పించే పట్టు వస్త్రాలను పట్టణంలో ప్రధాన రహదారి వెంబడి భాజా భజంత్రీలతో, బాణ సంచాలను కాలుస్తూ ఊరేగింపు చేశారు. పట్టు వస్త్రాలను భక్తిశ్రద్ధలతో భక్త మార్కండేయ ఆలయంలో దేవరకొండ మోహన్ పట్టు వస్త్రాలను మోశారు. అనంతరం మార్కండేయ ఆలయం నుంచి కొత్త బస్టాండ్ వరకు నామాల నరేష్ పట్టు వస్త్రాలను భక్తిశ్రద్ధలతో మోశారు. ఆత్మకూరులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కురుమూర్తి స్వామి ఆభరణాలతో పాటు పట్టు వస్త్రాలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అక్కడి నుంచి పారుపల్లి గోవర్ధన్ పట్టు వస్త్రాలను మోసుకొని అమ్మపూర్ వరకు ఊరేగింపు చేశారు. అమ్మపూరులో దొర శ్రీరామ్ భూపాల్ నివాసంలో పట్టు వస్త్రాలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అక్కడి నుంచి దోమ రవి పట్టు వస్త్రాలను తలపై చెట్టుకుని కురుమూర్తి స్వామి కాంచన గుహ వరకు మోసుకొని స్వామివారికి సమర్పించారు. అమరచింతలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై పట్టు వస్త్రాల ఊరేగింపులో పాల్గొని పట్టు వస్త్రాలకు పూజలను నిర్వహించారు. భక్త మార్కండేయ ఆలయంలో జరిగిన పట్టు వస్త్రాల పూజలలో కాంగ్రెస్ టిపిసిసి అధికార ప్రతినిధి, కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి హాజరై పూజలను నిర్వహించారు. పట్టు వస్త్రాల ఊరేగింపుకు చేనేత కార్మికులు, పద్మశాలీలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ లక్ష్మన్న, మెర్వరాజు, క్యామ శ్రీనివాసులు, మహంకాళి విష్ణు, క్యామ భాస్కర్, మహంకాల చంద్రమోహన్, పారుపల్లి శ్రీనివాసులు, క్యామ కుమార్, జన్ను పాండు, యాదగిరి వీరన్న, దేవరకొండ మోహన్, మాగనూరు బాలచందర్, తిరుమల నరసింహ, పుర ప్రముఖులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల వలన సంపూర్ణ ఆరోగ్యం : గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఈనెల 5 న మహబూబ్ నగర్ జిల్లా స్టేడియంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలలో సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల సంగబండ, మక్తల్ విద్యార్థిని కవిత ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి ఐజెంపులో ద్వితీయ స్థానం పొంది, రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన కవిత ఈ నెల 14 నుండి 16 వరకు ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్రస్థాయి గురుకుల పాఠశాలల అథ్లెటిక్స్ క్రీడల్లో పాల్గొంటుందని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. అలాగే ఈ నెల 1 నుండి 3 వరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో సంగబండ గురుకుల పాఠశాల విద్యార్థిని నందిని పాల్గొని ద్వితీయ స్థానం పొంది వెండి పతకం సాధించినట్లు, అలాగే గత నెలలో జాతీయ స్థాయి 14 సంవత్సరాల లోపు చెస్ లో ప్రగతి పాల్గొన్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ తెలిపారు. ప్రిన్సిపాల్ చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు, ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, క్రీడల వలన సంపూర్ణ ఆరోగ్యము, శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసము ,సమాజంలో గౌరవము ఉంటుందని ఆమె తెలిపారు. మా గురుకుల పాఠశాల బాలికలు రాష్ట్రస్థాయిలో రానిస్తున్నందుకు ఆనందాన్ని వ్యక్తపరుస్తూ, మా విద్యార్థినులకు ఉచితంగా క్రీడలలో మెరుగైన శిక్షణ ఇస్తున్న విశ్రాంత పిఈటి బి.గోపాలముకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయనను అభినందించారు. మా పాఠశాల విద్యార్థులకు క్రీడల్లో రాణించడానికి కావలసిన క్రీడా సామాగ్రిని ,క్రీడా దుస్తులను, వారికి అవసరమైన పౌష్టికాహారాన్ని అందజేస్తానని ప్రిన్సిపల్ చంద్రకళ తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన కవితను, రాష్ట్రస్థాయి క్రీడలలో వెండి పతకము సాధించిన నందినిని, జాతీయస్థాయి చెస్లో పాల్గొన్న ప్రగతిని,అందుకు కృషిచేసిన కోచ్ బి.గోపాలమును, పీఈటీలు శ్రీలతను, వేదవతిని ప్రిన్సిపల్ చంద్రకళ, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు క్రీడాకారులను అభినందించారు.

# 112 మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన జిల్లా పోలీసులు





**పాలమూరు మేజర్ న్యూస్ :** సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా మహబూబ్ నగర్ జిల్లా పోలీసులు 112 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి సంబంధిత యజమానులకు అప్పగించారు. బుధవారం జిల్లా పోలీస్ కవాతు మైదానం లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్పీ డి జానకి మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు తప్పిపోయిన లేదా దొంగిలించబడిన సందర్భాల్లో వెంటనే పోలీసులకు సమాచారం ఇస్తే తిరిగి పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. పోర్టల్‌లో ఎంటర్ చేసిన ఫోన్ వివరాలు ఇతర రాష్ట్రాల్లో, ఇతర నెట్‌వర్క్‌లలో ఉపయోగించగలగకుండా బ్లాక్ చేస్తుందని,దీంతో ఆ ఫోన్ వాడటం కష్టమవుతుందన్నారు. ఈ విధానం వల్ల చోరీలు తగ్గే అవకాశం ఉందనారు. ముఖ్యంగా తక్కువ ఆదాయం కలిగిన ప్రజలకు ఇది ఎంతో సహాయపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఫోన్ యజమానులు తమ ఫోన్లు తిరిగి పొందినందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి నీ కలిసిన ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ



**వెల్దండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని. నాగర్ కర్నూలు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రిక ను సీఎం రేవంత్ రెడ్డి కి ఆయన నివాసంలో అందజేశారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డిని పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం సీఎంతో ఆర్యవైశ్య కార్పొరేషన్ తో పాటు ఆర్యవైశ్యుల సమస్యలపై చర్చించినట్లు ఆయన తెలిపారు.

# ప్రారంభమైన కొల్లంపల్లి దర్గా ఉర్స్ ఉత్సవాలు



**నారాయణపేట మేజర్ న్యూస్:** హజ్రత్ సయ్యద్ షా అహ్మద్ ఖతాల్ హుస్సేనీ అష్రఫీ జలాలీ కొల్లంపల్లిలో 550వ వార్షిక ఉర్స్ వేడుకలు నిన్న నుండి ప్రారంభమయ్యాయి. నేడు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సర్వమత సమ్మేళనం, పిఠాదిపతులు సయ్యద్ షా కలీముల్లా హుస్సేనీ సజ్జదా నాషిన్ బర్గా జలాలియా గోగి షరీఫ్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు సజ్జదా దర్గా ఖతాలియా కొలంపల్లి వారసుడు మౌలానా డాక్టర్ సయ్యద్ అహ్మద్ హుస్సేనీ అష్రఫీ జలాలీ బుధవారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతు..నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సర్వమత ధర్మ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరి, తారిఖ్ అన్సారీ చైర్మన్ తెలంగాణ మైనార్టీ కమీషన్, ఒబైదుల్లా కొత్వాల్ చైర్మన్ తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, నవీన్ కుమార్ ఎమ్మెల్సీ గుర్మిట్ కాల్ ఎమ్మెల్యే శరణ్ గౌడ, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జమియత్ ఉలేమా ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హఫీజ్ పీర్ ఖలీక్ అహ్మద్ సాబీర్ తోపాటు వివిధ మతాల పిఠాది పతులు, రాజకీయనాయకులు సామాజిక మత పెద్దలు, సాధు సంతులు మషాయిఖిన్ పండితులు పాల్గో%శీ%టు న్నట్లు జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఇకార్యక్రమాన్ని విజవంతం చేయాలని కోరారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం అవగాహన అవసరం : సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిరా




**రాజాపూర్, మేజర్ న్యూస్ :** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఆక్టోబర్ నెల 21 నుండి నవంబర్ 20వ తేదీ వరకు జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చర్యలు తీసుకుంటుందని, సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిరా అన్నారు. బుధవారం రాజాపూర్ మండలములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మాలాపూర్ నందు చైల్డ్ హెల్ప్ లైన్, డి సి పి యు, డి ఎల్ ఎస్ ఏ, మహబూబ్నగర్ వారి ఆధ్వర్యంలో పిల్లల యొక్క హక్కులు చట్టాలు వాటి అమలుపరచు శాఖల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడుల నుంచి ఎలా రక్షణ పొందాలి పిల్లల హక్కులకు భంగం కలిగితే ఏ చట్టం ద్వారా మనం రక్షణ పొందాలి అనే అంశాలపై కలిగే మన జిల్లాలో జరుగుతున్న బాల్య వివాహాలను బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించుటకు తీసుకోవలసిన జాగ్రత్తలను, డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా లీగల్ సమస్యలు ఉన్న పిల్లలకు ఎలాంటి న్యాయం సహాయం అందిస్తామనే అంశాలను డి.ఎల్.ఎస్.ఎ సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిరా తెలియజేశారు. అదేవిధంగా తిర్మలాపూర్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, సుధాకర్ గార్లు మాట్లాడుతూ నేటి సమాజంలో 18 సంవత్సరాలు పిల్లలు మంచి ఏది చెడు ఏది? గమనించాల్సిన అవసరం ఉంది అలాగే డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్ గురించి గారు చాలా క్లుప్తంగా వివరించి చెప్పడం జరిగింది గతంలో జడ్చర్లలో జరిగినటువంటి మైనర్ బాలికపై అత్యాచారాన్ని గుర్తు చేస్తూ మరి ఇలాంటి విషయాలు పునరావృత్తం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మరి పిల్లలు మరియు తల్లిదండ్రుల పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శివకుమార్ , డీసీపీయు దశరథ్ ,చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ యాదగిరి ,అంగన్వాడీ సూపర్ వైజర్,పోలీసు శాఖ వారు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి సిఐటియు పిలుపు

## - కరపత్రాన్ని విడుదల చేసిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలోని ఈదమ్మ గుడి దగ్గర కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కరపత్రాన్ని విడుదల చేస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం, ఈ నెల 8, 9 తేదీల్లో జడ్చర్లలో మహాసభలు జయప్రదానికై ఎనిమిదో తారీకు జరిగే బహిరంగ సభకు కార్మికులు, రైతులు ,వ్యవసాయ కూలీలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు .ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, సాగర్లు హాజరవుతున్నారని తెలిపారు. 9వ తేదీ ప్రతినిధుల సభ జరుగునని అందులో రాబోయే కాలంలో జిల్లాలో చేయాల్సిన పోరాటాల రూపకల్పన చేస్తారని ఆయన తెలిపారు ఇందులో సిఐటియు జిల్లా నాయకులు కేశవులు , సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు జంగయ్య,వెంకటయ్య, బాలస్వామి, యాదయ్య, తిరుపతయ్య, అచ్చలయ్య ,ప్రశాంత్ ,కిష్టయ్య ,రమేష్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన కేసులో నిందితుడికి శిక్ష : ప్రిన్సిపల్ జె ఎఫ్ సీఎం కోర్టు జడ్జి ఎండి ఉమర్



**మరికల్ మేజర్ న్యూస్:**మరికల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికను నిందితుడు మాలే ఆంజనేయులు తండ్రి హనుమయ్య(50)సం.లు కన్మనూర్ గ్రామం మరికల్ మండలనికి చెందిన వ్యక్తి 15 సంవత్సరాల మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి మీ తల్లిదండ్రులకు గొడవ పడతారు వారి ఆరోగ్యం బాగాలేదని నాతో వస్తే పని చూపిస్తానని చెప్పి మైనర్ బాలికను అర్ధరాత్రి హైదరాబాద్ కు తీసుకువెళ్లగా అక్కడి నుండి నాందేడ్ రైలు లో నిజామాబాద్ వెళ్లగా అక్కడ రైల్వే పోలీసులు పట్టుకొని తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా అప్పటికే తమ కూతురు ఇంట్లో లేదు అని అంతా వెతికి కనిపించలేదని తండ్రి ఫిర్యాదు పై మరికల్ పోలీస్ స్టేషన్లో గర్ల్ మిస్సింగ్ కేసు నమోదు చేసిన మరికల్ ఎస్సై మురళి అనంతరం అదనంగా కిడ్నాప్ కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జ్ షీట్ నమోదు చేయగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె సురేష్ కోర్టులో వాదనలు వినిపించగా ప్రిన్సిపల్ జె ఎఫ్ సి ఎం నారాయణపేట జడ్జ్ ఎండి ఉమర్ నేరస్థునికి ఆరు నెలల జైలు శిక్ష తో పాటు 10,000/- రూ. జరిమానా విధించడం జరిగిందని డిఎస్పీ ఎన్ లింగయ్య తెలిపారు.ఈ కేసులో నేరస్తునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ బాల ఈరప్ప, శ్రీహనుమంతు హెచ్ జి ఏ ఎస్ ఐ కోర్టు లైసెన్ ఆఫీసర్ కృష్ణయ్య గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె సురేష్ లను డీఎస్పీ ఎన్ లింగయ్య అభినందించారు.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ యార్డ్ చైర్మన్



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతులు పండించిన వరి కొనుగోలు కేంద్రాలను వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, ఆదేశానుసారం శ్రీరంగాపూర్ మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు సెంటర్లను మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని ప్రమోదినిపాండేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కేంద్రాలు తాటిపాముల, జానంపేట, శేరుపల్లి గ్రామాల రైతుల సౌలభ్యం కొరకు రైతు ప్రభుత్వం ప్రజాపాలనలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల మాజీ జెడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్ , మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి , నాయకులు శ్రీహరి రాజు , మండల నాయకులు గౌని యుగంధర్ రెడ్డి మండల బి సి సెల్ అధ్యక్షులు పల రాజ గౌడు , శ్రీరంగాపురం మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న యువజన నాయకులు రాజేష్ , డి పి ఎం ఏ పి ఎం మరియు సి సి లు శ్రీరంగాపురం మండల పరిధిలోని పెబ్బేరు మరియు శ్రీరంగాపురం ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సంఘాల అధ్యక్షురాల్లులు,రైతులు పాల్గొనడం జరిగింది.

## కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్"చెక్కుల పంపిణీ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిన్న బుధవారం తహసిల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన'కల్యాణ లక్ష్మి షాదీముబారక్ 'చెక్కుల పంపిణి కార్యక్రమానికి,పలువురు నాయకులు హాజరై,26 మంది లబ్ధిదారులకు,చెక్కులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నీరటి రామచంద్రయ్య,డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,వైస్ చైర్మన్ తులసిరామ్ నాయక్,ప్రధాన కార్యదర్శి శ్రీహరి,మండల నాయకులు కామారం నవాజ్ రెడ్డి,పోమాల్ ప్రేమ్ చంద్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాల్పేట మండలం చాకలి పల్లి గ్రామానికి చెందిన గోవిందు మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా అత్యుత్తరంతో రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## కర్ణాటక నుంచి గింజ రానీయొద్దు : సిఐ శివశంకర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సరిహద్దు చెక్ పోస్ట్ ల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని కర్ణాటక నుంచి గింజ ధాన్యం రానియొద్దని నారాయణపేట సి ఐ.శివశంకర్ ఆదేశించారు.బుధవారం ఉదయం పోలీస్ స్టేషన్ పరిధిలోని జలాల్పూర్ చెక్ పోస్ట్ ను సిఐ శివశంకర్,ఎస్సై వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. రాబోయే ఖరీఫ్ కొనుగోలులో వరి ధాన్యాన్ని కర్ణాటక రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రానికి, నారాయణపేట జిల్లాకి రాకుండా నివారించేందుకు నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జలాల్పూర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లా కేంద్రానికి వరి ధాన్యం రాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెక్పోస్టు దగ్గరే ఉండి పోలీస్ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ అధికారి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెక్పోస్ట్ వద్ద ప్రతి వాహనా నీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని వాహనాలకు సంబంధించిన నెంబర్లను రికార్డులో నమోదు చేయాలని సూచించారు. చెక్ పోస్ట్ దగ్గర ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. 24 గంటలు డ్యూటీలో ఉండే పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై బాలయ్య, కానిస్టేబుల్ సంతోష్, రెవెన్యూ అధికారి, తదితరులు ఉన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన యాదవ సభ నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సదరు ఉత్సవాలను జిల్లాల వారీగా ప్రభుత్వ పరంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల యాదవులు హర్షిస్తు బుధవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సీక్త పట్నాయక్ ను అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మర్యాదపర్వకంగా కలిసి బోకే ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారుసందర్భంగా కలెక్టర్ సూచన మేరకు ఈ నెలలో జిల్లా కేంద్రంలో సదరు ఉత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి సదస్సును ఈ నెల 9న స్థానిక సిటిజెన్ క్లబ్ ఆవరణలో పతంజలి యోగ సమితి కేంద్రంలో జరుగుతుందని దానికి ఆర్డీవో ప్రభుత్వ ప్రతినిధిగా ముఖ్యఅతిథిగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్ ఇతర పెద్దలు హాజరవుతారనితెలిపారు శనివారం రోజు జరిగే సదర్ సన్నాహక సదస్సుకు జిల్లాలోని మండల స్థాయి నాయకులు కుల సంఘాల పెద్దలు విధిగా హాజరై సదర్ ఉత్సవాన్ని జిల్లా కేంద్రంలో మొదటిసారిగా పెద్ద ఎత్తున జరపడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ నాయకులు రఘువీర్ యాదవ్, తిరుపతియాదవ్, గోపాల్ యాదవ్, మహేష్ యాదవ్,చలపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యంతొ హిందూ దేవాలయాలపై దాడులు

### - భజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ పసుపుల భీమేష్



**మక్తల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో రజాకార్ల పరిపాలన కొనసాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ వైపల్యం తోనే హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయని మక్తల్ బజరంగ్ ప్రఖండ సంయోజక్ పసుపుల భీమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.హిందూ దేవి దేవతలకు రక్షణ కరువైపోయిందని మొన్న హిందువుల ఆరాధ్య దైవం ముత్యాలమ్మ తల్లి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను నేడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ మందిర్ లో నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేయడం దారుణమని అన్నారు. ఉగ్రవాదులను పట్టుకోవడంలో విఫలమైన పోలీసులు తమవైఫల్యం తోనే హిందూ దేవాలయాల పై వరుస దాడులు జరుగుతున్నాయని అన్నారు. భాగ్యనగరంలో హిందువుల మనోభావాలు గాయపరుస్తూ వరుసగా దేవాలయాలపై దాడులు జరుగుతుంటే అరికట్టాల్సిన పోలీసులు ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే విధంగా వ్యవహరించడం అలవాటుగా మారిందని అన్నారు. దాడికి పాల్పడ్డ టెర్రరిస్టులను మతిస్థిమితంలేని వారిగా చిత్రీకరించి, దాడులను మరింత ప్రేరేపించే విధంగా వ్యవహరించడం వల్లే వరుస ఘటనలు చోటుచేసు కుంటున్నాయని అన్నారు. దాడులకు పూనుకుంటున్న దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు. ఉపేక్షిస్తే హిందువుల ఆగ్రహాన్ని చవి చుడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా దుండగులను వెంటనే అరెస్టు చేసి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని భీమేష్ డిమాండ్ చేశారు.

## గుడిబండలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** గుడిబండ గ్రామంలో బుధవారం నాడు వరి కొనుగోలు కేంద్రం ను పిఎసిఎస్ చైర్మన్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రమును పిఎసిఎస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వరి పంటను ఆరబెట్టి తూర్పు పట్టిన తర్వాతనే కేంద్రానికి తీసుకురావాలని ఆయన కోరారు. రైతులకు ఎవరికి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమరేశ్వర్ రెడ్డి. జి శ్రీనివాస్ రెడ్డి. మాజీ సర్పంచ్ ఎద్దుల కొండారెడ్డి. శ్రీనివాసులు సుజాత .అంజన్న .మన్నెంకొడ .రైతులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్ కోసం ప్రజాభిప్రాయం సేకరణ



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అజలాపూర్ గ్రామంలో మాడుగుల మండలం ఇర్విన్ గ్రామంలో నిర్వహించ తలపెట్టిన రిజర్వాయర్ నిర్మాణ పనుల ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం వెల్దండ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్తీక్ కుమార్. అధికారుల బృందం గ్రామస్తులు తెలియజేసిన సూచనలు సలహాలు వారి అభిప్రాయాలను నోటిస్ చేశారు. రిజర్వాయర్ నిర్మాణంతో ఎంతోమందికి మేలు జరుగుతుందని అందుకోసం గ్రామంలో 180 ఎకరాల పొలం ముంపుకు గురికానంద అన్నారు. రైతులు స్వచ్ఛందంగా ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా రైతులు మార్కెట్ విలువ ఆధారంగా నష్టపరిహారం వచ్చే విధంగా చూడాలని తహసిల్దారును కోరారు. రిజర్వాయర్ నిర్మాణ పనుల కోసం ఎలాంటి అవంతరాలు లేకుండా రైతులు సహకరించాలని ముంపు ప్రతి రైతుకు నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా వచ్చేలా చొరవ తీసుకుంటామని తహసిల్దార్ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ఏ.ఈ ప్రవీణ్. ఆర్ ఐ శంకర్. సర్వేయర్ శ్రీధర్ రెడ్డి అధికారులు ఉన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన కొత్తపల్లి మండల కాంగ్రెస్ నాయకులు



**మద్దూరు మేజర్ న్యూస్:** కొత్తపల్లి మండల కాంగ్రెస్ నాయకులు బుధ వారం రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ కలిశారు, కొత్తపల్లి మండలం లోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లింగాలచేడ్ మరియు కొతలాబాద్ బ్యాంకు రైతులకు రుణమాఫీ పూర్తి స్థాయి లో రాలేదని అదేవిధంగా కొత్తపల్లి మండలం లోని నూతన కార్యాలయల గురించి అన్ని గ్రామాల అభివృద్ధి గురించి చర్చించి నట్లు, వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో అల్లిపూర్ మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, దుప్పటి గట్టు మాజీ సర్పంచ్ వెంకటే ,రాజు, పలెర్ల సంజీవ్, సత్తిరెడ్డి,తిమ్మారెడ్డి ,తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎస్సీ ఫెడరేషన్ వారి ఆర్థిక సహాయం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన డప్పు కళాకారుడు జల్లాపురం అబ్బులయ్య అక్టోబర్ 29వ తేదీ రోజు మరణించడం జరిగింది. ఈ విషయము తెలుసుకున్న శ్రీరంగాపూర్ మండల ఎస్సీ పెడరేషన్ సభ్యులు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు వారి దినకర్మ సందర్భంగా బుధవారం ఉదయం వారి కుటుంబానికి అంబేద్కర్ కాలనీ కులపెద్దల ఆధ్వర్యంలో 5400/-రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ బి రమేష్, మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ జె పర్వతాలు, మండల సెక్టార్ కన్వీనర్ జె ఆశన్న, మండల కార్యదర్శి శ్రీనివాసులు, పట్టణ సెక్టార్ కన్వీనర్ శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ కే రవి, పట్టణ ఉపాధ్యక్షుడు కే రవికుమార్, పట్టణ కోశాధికారి జే రాముడు, పట్టణ ప్రధాన కార్యదర్శి జె లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి చంద్రయ్య, మండల యూత్ కన్వీనర్ బి సంపత్ పాల్గొన్నారు.

## ఇంటింటి కులగణన సర్వే ప్రారంభం



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలో కులగణన సర్వే లో భాగంగా మొత్తం 107 బ్లాక్ లలో ఎన్యూమరేటర్ల ఆధ్వర్యంలో సర్వే ప్రారంభమైనట్లు ఎంపీడీవో రమేశ్ తెలిపారు. కర్ని, ఖానాపూర్, కాచ్ వార్ లలో సర్వేను పరిశీలించారు. తొలి రోజు లో భాగంగా ఇంటింటికి స్టిక్కర్ అతికించి, డోర్ నెంబర్లు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. ఎస్జీటీ టీచర్లు, పంచాయతీ సెక్రటరీ లు, అంగన్ వాడీ టీచర్ లు, బుక్ కీపర్లు సర్వే లో పాల్గొంటున్నారని, ప్రభుత్వ సూచనల మేరకు వివరాలు నమోదు చేస్తారని, ప్రజలు సహకరించాలని ఎంపీడీవో రమేష్ కోరారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ యూత్ జనరల్ సెక్రెటరీ అరవింద్ వివాహం, లోకేష్ వివాహో వేడుకలకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరై వారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు బాలరాజు మాజీ వైఎస్ ఎంపిపి చంద్రశేఖర్ మాజీ కోఆప్షన్ సభ్యుడు మతి న్, రాజేష్ గౌడ్, మన్యం నాయక్, శరత్ బాబు, వడ్డే గోపాల్, సురేందర్, కాట్రావత్ కృష్ణయ్య, కాశీనాథ్, ఎద్దుల గోపాల్, శివకృష్ణ ,బాలస్వామి, మహేష్, జాను ,ఓంకార్ ,శీను, తదితరులు ఉన్నారు.

## పలు గృహప్రవేశాలలో పాల్గొన్న బండ్ల జ్యోతి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం కేటీ దొడ్డి మండలంలోని ఉమిత్యాల గ్రామం నడిపి గోకరన్న, ఇర్కిచేడు గ్రామం ఆంజనేయులు గృహప్రవేశాలకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మెహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో-నాయకులు కురుమన్న, రాయపురం సిద్దు, మహిళా నాయకులు మధుమతి, రాధ, తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో సీనియర్ అసిస్టెంట్ మృతి



**దామర్‌గిద్ద మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పేరు శ్రీనివాస్ రెడ్డి వయస్సు 52 సం"లు మూడు నెలలుగా ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఎప్పటిలాగే బుధవారం ఉదయం విధులకు హాజరై తన పని తాను చేసుకుంటూ ఉండగా అకస్మాత్తుగా ఛాతి లో నొప్పి, చెమటలు పడుతున్నాయి, అని పక్కనే ఉన్న సిబ్బంది తో చెప్పగా వెంటనే వాళ్లు దగ్గరలో వున్న దామర్ గిద్ద(%్రాఎజ%) ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరీక్షించి చికిత్స నిమిత్తం నారాయణ పేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే గుండె పోటు తో మృతి చెందినట్టు నిర్ధారించారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు ఎంపీడీఓ సాయి లక్ష్మి తెలిపారు.

## వృద్ధులు, మహిళలు, సైబర్ నేరగాళ్లపట్ల జాగ్రత్తగా ఉండాలి : డి.ఎస్.పి.




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని లింగాల రోడ్ బి కే ఫంక్షన్ హాల్ లో డి.ఎస్.పి మరియు సిఐ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై సీనియర్ సిటిజన్స్ కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న లింగాల ఎస్ఐ నాగరాజు యాదవ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ మోసాలు బాగా పెరిగిపోయాయని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలను లక్షంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని, రకరకాల పేర్లతో ఏమార్చి ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు. బ్యాంకులు, క్రెడిట్ కార్డులతో మోసాలకు పాల్పడుతూ భారీగా డబ్బులు కొట్టేస్తున్నారని, ప్రభుత్వ పథకాల పేర్లతోనూ మోసాలకు పాల్పడుతున్నారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ అనే మాట ఎక్కువగా వినబడుతోందని, వర్ధమాన్ గ్రూప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్పీ ఒశ్వాల్(82)ను డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టి ఆయన నుంచి ఏకంగా 7 కోట్ల రూపాయలు కొల్లగొట్టారు సైబర్ చోరులు చేశారని అన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్ ఫ్రీ నెంబర్ కి డయల్ చేయాలన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్.ఐ. కురుమూర్తి



**వెల్దండ. మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని. ఎస్సై కురుమూర్తి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దండ ఎస్సై కురుమూర్తి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో డబ్బులు ఎవరికి ఊరికే రావు కష్టపడితేనే డబ్బు వస్తుందని అత్యాశతో సైబర్ నేరగాళ్ల వలలో పడి తమ డబ్బును పోగొట్టుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు అర్థమయ్యే విధంగా చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇతరులు ఎవరికి ఓటీపీలు ఇవ్వరాదని ఓటిపిల ద్వారానే మన అకౌంట్ లోని డబ్బులు వారు దొంగలిస్తున్నారని ప్రతి ఒక్కరు అది గ్రహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సమాజంపై అవగాహన ఎంతో అవసరమని సమాజ అవగాహనతోనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరగలుగుతారన్నారు. మొబైల్ ఫోన్ ఉచ్చులో పడి యువత భవిష్యత్తు నాశనం చేసుకుంటుందని. మొబైల్ ద్వారానే చెడు పోకడలకు యువత ప్రధానంగా ఆకర్షితులవుతున్నారని ఎస్ఐ పేర్కొన్నారు. మొబైల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ భవిష్యత్తు నిర్మాణం కోసం ఉపయోగించాలే తప్ప చెడు పోగొడల కోసం కాదన్నారు. కష్టపడి చదివి తల్లిదండ్రుల కష్టాన్ని జీవితంలో నిలబెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుగుణ. ఏ ఎస్సై జకిరుల్ల. పోలీస్ సిబ్బంది చంద్రశేఖర్. శ్రీనివాస్. కృష్ణ. ఉపాధ్యాయులు రాజేందర్. మురళీ. విజయ. లావణ్య. రామేశ్వరమ్మ . అనిత తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై వెంకటేశ్వర్లు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట ఎస్సై.వెంకటేశ్వర్లు అన్నారు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కేంద్రంలో పోలీసులు ప్రజలకు సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఉపయోగం మొదలగు పలు సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్సై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని లాటరీ తగిలిందని, తక్కువడికి లోన్ ఇస్తామని, గిఫ్ట్ ప్యాక్ లు వచ్చినాయి అని, తక్కువ రేట్ కి వాహనాలు దొరుకుతాయని, ఎవరైనా పై అధికారి వాట్సాప్ డీపీ పెట్టుకుని వాట్సాప్ లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాదు అనీ తెలిపారు. మొబైల్ ఫోన్లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని, ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని అన్నారు. మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ, పిసి సంతోష్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు లేకుండా సమగ్ర సర్వే చేయాలి : సీఈఓ యాదయ్య



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వేలో తప్పులు లేకుండా చేయాలని సీఈవో యాదయ్య ఎన్యోమరేటర్లకు సూచించారు బుధవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇంటింట స్టిక్కర్, లిస్ట్ కార్యక్రమాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా సర్వే చేపట్టాలని ఆయన అన్నారు ప్రజలందరికీ సర్వే పైన అవగాహన కల్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తిలక్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి బాలరాజు తదితరులున్నారు.

# కృష్ణానది బ్యాక్ వాటర్‌లో చేపలను వదిలిన కాంగ్రెస్ నేతలు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం పెబ్బేరు మండలం కృష్ణానది బ్యాక్ వాటర్ గుమ్మడం గ్రామంలోని ముదిరాజ్ బిడ్డల అభివృద్ధి కొరకై ఈరోజు 10 లక్షల చేప పిల్లలను మార్కెట్ కమిటీ చేర్పర్మన్ గౌని ప్రమోదినిపాడేశ్వర్ రెడ్డి మరియు వైస్ చేర్మెన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి కలిసి వివిధ రకాల చేప పిల్లలను వదలడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండలం వర్కింగ్ ప్రెసిడెంట్లు వెంకటేష్ సాగర్,శ్రీహరి, మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌని యుగంధర్ రెడ్డి, యువజన నాయకులు రాజేష్, డైరెక్టర్ నరసింహ, మాజీ డైరెక్టర్ రాములు, బుర్రమోని రాములు , గుమ్మడం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ద లక్ష్మయ్య, మాజీ ఎంపిటిసి కురుమన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లెల్ల వెంకటరామిరెడ్డి , పరశురాముడు వెంకటేశ్వర్లు, మల్లయ్య , రాజు, మహేష్ , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## లారీ ద్విచక్ర వాహనం డీ వ్యక్తి మృతి






**మద్దూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నిడ్జింత దేవరగట్టు సమీపన లారీ రాళ్ళ లోడుతో మద్దూరు వెళు తుండగా ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో కొత్తపల్లి మండల పరిధిలోని పెద్దపూర్ గ్రామనికి చెందిన ద్విచక్ర వాహనదారుడు సంచరమోళ్ళ కిష్టప్ప (48) అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు ఈ విషయమై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## పూల హలీమ్ కు నివాళి అర్పించిన ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంట శ్రీనివాస కాలనీకి చెందిన పూల హాలీమ్ తెల్లవారు జామున పరమాపదించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బండ్ల జ్యోతి వెంట మునిసిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్లు నాగిరెడ్డి, మురళి, మహిళా నాయకులు మధుమతి, నాయకులు తుమ్మల నర్సింహులు, అన్వార్, చందపాషా, బద్రి, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి ద్విచక్ర వాహనాన్ని నడిపిన వ్యక్తికి జైలు శిక్ష- ఎస్సై బి నరేష్

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మద్యం సేవించి ద్విచక్ర వాహనాన్ని నడిపిన వ్యక్తికి జైలు శిక్ష పడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రాకొండ గ్రామానికి చెందిన ఎం కృష్ణ అనే వ్యక్తి 28-5-2024 న సాయంత్రం తెలకపల్లి గ్రామ శివారులో గల రాకొండ గ్రామానికి వెళ్ళు దారిలో శివగంగ ఫంక్షన్ హాల్ దగ్గర ఎస్సై పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేయుచుండగా కృష్ణ తన ద్విచక్ర వాహనాన్ని త్రాగిన మైకంలో నడుపుతూ వస్తుండగా అతనిని ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేసి కేసు నమోదు చేసి బుధవారం తేదీ 06/11/2024 న నాగర్కర్నూల్ మార్నింగ్ కోర్టు న్యాయమూర్తి రామయ్య ముందు సదరు వ్యక్తిని హాజరు పరచగా కృష్ణకు 10 రోజుల జైలు శిక్ష మరియు 500/- రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

# సీనియర్ సిటిజన్‌లకు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎస్పీ డి.జానకి ఆధ్వర్యంలో బుధవారం పోలీస్ పీరియడ్ మైదానంలో సీనియర్ సిటిజెన్లకు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల అవగాహన కలిగించారు.సైబర్ మోసాల విస్తరణ, వాటి ప్రభావాలు, ఈ-మోసాల నుండి రక్షించుకోవడంలో జాగ్రత్తలను వివరించారు. సీనియర్ సిటిజన్స్ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఇమెయిల్స్ ద్వారా జరిగే మోసాలు, వ్యక్తిగత వివరాలు పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. బ్యాంక్ అకౌంట్ మోసాలు, పిన్స్ మరియు పాస్వర్డ్‌లు ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంస్థల నుండి సమాచారాన్ని ఇవ్వాలనుకుంటే, ముందుగా పోలీస్ అధికారులను సంప్రదించి నిజస్వరూపాన్ని తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, సైబర్ క్రైమ్ డి.ఎస్.పి, ఏఆర్డిఎస్పి, డిసిఆర్‌బిడిఎస్‌పిలు, సిఐలు సుదర్శన్ రెడ్డి, శ్రీనివాసులు, రమణా రెడ్డి, గోపాల్, అప్పయ్య, ఏజాజ్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బండ్ల రాజశేఖర్ రెడ్డి ముందస్తు బెయిల్ డిస్మిస్ చేసిన హైకోర్ట్ బెంచి

## - జోగులాంబ గద్వాల్ జిల్లా ఆర్ ఎస్ పి టీం నాయకులు బండారి సునంద్ రఫీజి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం బిజ్జారం గ్రామంలో మైనర్ బాలిక రాజేశ్వరి మృతికి కారకుడైన ప్రధాన ముద్దయి గా ఉన్న బండ్ల రాజశేఖర్ రెడ్డి ముందస్తు బెయిల్ డిస్మిస్ చేసినా హై కోర్ట్ బెంచి న్యాయమూర్తి రాధ రాణి కి ప్రత్యేక ధన్యవాదాలు అని బండారి సునంద్ గారు ,రఫీ ,లు హర్షం వ్యక్తం చేసారు. చివరికి న్యాయమే గెలిచింది, పేదోళ్ళకి అండ గా అత్యున్నత న్యాయస్థానమైన హైకోర్టు బెంచి న్యాయమూర్తులు పేదోళ్లపక్షమే ఉండి ,ఈరోజు ముందస్తు బెయిల్ డిస్మిస్ చేసినందుకు న్యాయం గెలిచిందని అన్నారు. ఈరోజు దేశంలో ఉన్న మహిళా లకు రక్షణగా న్యాయస్థానం అండగా ఉంధి అని మరోసారి బుజువు అయిందని తెలిపారు. కాబట్టీ వేంటనే రాజేశ్వరి మృతికి కారణమైన బండ్ల రాజశేఖర్ రెడ్డి నీ వేంటనే అరెస్ట్ చేయాలి అని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్రావు పిలుపుతో స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సూచనల మేరకు బుధవారం రాజాపూర్ మండలంలోని ఈద్గాన్ పల్లి గ్రామంలోని రైతువేదికలో స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు, ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు గ్రామ పంచాయతీ సెక్రటరీ, ప్రభుత్వ ప్రత్యేక అధికారుల సమక్షంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ బాసు రాథోడ్, సునీత వీవోఏ ,గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు అమృత, కవిత,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య , జగన్మోహన్ రెడ్డి, %ఖ% లక్ష్మయ్య, పంచాక్షరీ,శేఖర్ గౌడ్, మైపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బుగ్గయ్య,శివకుమార్ కావలి,నరేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, లక్ష్మణ్,%ణ% శేఖర్, నవీన్ రెడ్డి,%ణ% మల్లేష్, శేఖర్,అర్జున్, %వీ% చెన్నయ్య,కుమార్, మల్లేష్, అంజయ్య, నర్సింహా, రైతు సోదరులు ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర కాలనీలో కంప చెట్లు పిచ్చి మొక్కల తొలగింపు

## - కౌన్సిలర్ వాకిటి శ్రీధర్‌కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు





**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని 30 వ వార్డు లో గల విఘ్నేశ్వర కాలనీలో ఇండ్లమధ్యన, రోడ్డు ఇరువైపులా ఉన్న కంప చెట్లు, పిచ్చి మొక్కలు, అస్తవ్యస్తంగా ఉన్నయని వాటిని తొలగించాలని కాలనీ వాసులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వార్డు కౌన్సిలర్ శ్రీధర్ ను కోరడంతో వెంటనే స్పందించి న వాకిటి శ్రీధర్ జెసిబి ద్వారా బుధవారం కంపచెట్లను తొలగించడం జరిగింది. విఘ్నేశ్వర కాలనీవాసుల అభ్యర్ధన మేరకు 30 వార్డ్ కౌన్సిలర్ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీధర్ ను అడిగిన వెంటనే మున్సిపల్ జెసిబి ని పంపడం జరిగింది. కంపతారు చెట్లు పిచ్చి మొక్కలు తొలగింపు కార్యక్రమాన్ని కాలనీవాసులు దగ్గరుండి పిచ్చిముక్కల తొలగింపు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అస్తవ్యస్తంగా ఉన్న పిచ్చిమొక్కలను తొలగింపు కార్యక్రమం కాలనీలో మరికొన్నిచోట్ల కంపచెట్లు ఉన్నాయని వాటిని తొలగించేందుకు మున్సిపల్ అధికారులు సహకరించాలని కోరారు మాజీ వైస్ చైర్మన్ వార్డు కౌన్సిలర్ వాకిటి శ్రీధర్ కు విఘ్నేశ్వర కాలనీ వాసులు. శ్రీ కృష్ణయ్య , శంకర్, ప్రవీణ్ రెడ్డి, రాజానగరం కొండన్న, శివాజీ వారు అభినందనలు తెలియజేశారు.

# విజయవంతంగా 4వ రోజు కొనసాగుతున్న ఉచిత కంటిపుర శాస్త్ర చికిత్స శిబిరం





**అచ్చంపేట మేజర్‌న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధ్యక్షతన అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ చెన్నై కంటి వైద్య శిబిరం వారి సహకారంతో ఈనెల మూడవ తేదీ ప్రారంభమైన శాస్త్ర చికిత్స శిబిరం నాలుగవ రోజు విజయవంతంగా కొనసాగుతోంది. ఎంతోమంది నిరుపేదలకు ఉచిత కంటి శాస్త్ర చికిత్స చేయిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకి %ద% డాక్టర్ అనురాధ కి రుణ పడి ఉంటామని కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న వారు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అప్పంపల్లి గ్రామ చెరువును పరిశీలన ఇరిగేషన్ అధికారులు





**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో గల చెరువును మంగళవారం జిల్లా ఇరిగేషన్ ఏఈ కిషన్, కిరణ్ కుమార్ అభిలాష్ లు వరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అప్పంపల్లి గ్రామం లోగల చెరువును పూర్తిస్థాయిలో వరిశీలించారు. చెరువులో రాళ్లతో గోడలు, కట్టారని కబ్జాకు గురి చేశారని, ఆరోపణలు వచ్చాయన్నారు. ఇట్టి ఆరోపణలపై చెరువును పరిశీలించడం జరిగిందన్నారు పూర్తి నివేదికను ఇరిగేషన్ ఎస్సి కి అందజేయడం జరుగుతుందన్నారు. చెరువులను కబ్జాబ్ గురి చేస్తే అట్టి వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## గాయకులకు ఆహ్వానం

**జడ్చర్ల మేజర్ న్యూస్:** "నూరేండ్ల నాఊరు" గేయానికి రికార్డు నెలకొల్పే లక్ష్యంతో ఈ నెల 9న మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఆడిషన్ కార్యక్రమానికి ఉమ్మడిజిల్లా నలుమూలల నుండి గాయకులను ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కవి గాయకులు, సంగీత దర్శకులు వరంగల్ శ్రీనివాస్ (శీనన్న) రచించిన కనీసం 100సంవత్సరాల పల్లె చరిత్ర, గ్రామీణ జీవన విధానం, సంస్కృతి, సాంప్రదాయాలను, మానవీయ విలువలను చాటి చెప్పే విధంగా అప్పటి యాస భాషలతో కూడిన విలువైన సాహిత్యాన్ని భావితరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో 243 చరణాల గేయకావ్యాన్ని రచించి, 243 మంది గాయనీ గాయకులతో పాడించి చరిత్రలో నిలిచిపోయేలా చేయాలనే ఆలోచనతో ముందుగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి గాయనీ గాయకులను ఎంపిక చేసే కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందని తెలిపారు. ఇందుకోసం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కళాకారులందరూ తెలంగాణ చౌరస్తాలోని రెడ్ క్రాస్ బిల్డింగ్‌లో ఉదయం 10 గంటల నుండి నిర్వహించే కార్యక్రమానికి తరలివచ్చి ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కవి రచయిత వరంగల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా కళాకారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కళాకారులు రవిశంకర్, జయప్రకాష్, రేలారే ప్రసాద్, బైండ్ల లక్ష్మణ్, ఎర్ర నర్సింహ, కేశవులు, విజయ్ కాంత్, ఎదిర బాలు, ఫ్రాంక్లిన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అలంకారోత్సవం





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్,**పల్లె ప్రజల ఆరాధ్య దైవం అమ్మాపురం శ్రీ కురుమూర్తి బ్రహ్మో త్సవాలలో భాగంగా బుధ వారం స్వామివారి అలం కారోత్సవం చూడము చ్చటగా జరిగింది. వనపర్తి జిల్లా ఆత్మకూరులోని ఎస్‌బిఐలో భద్రపరిచిన స్వామివారి ఆభరణాలకు గాడి వంశీయులు తొలి పూజలు నిర్వహించిన అనంతరం అక్కడి నుంచి ఊరేగింపుగా మదనపురం మండలం కొత్తపల్లి, దుప్పల్లి గ్రామాల మీదుగా అమ్మాపూర్ లోకి ఆభరణాలు రాగానే ముక్కెర వంశీయులైన రాజా శ్రీ రాంభూపాల్ స్వాగతం పలికారు. ఆభరణాలను తన స్వగృహానికి చేర్చారు.అక్కడ ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆభరణాలకు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లు స్వర్ణ సుధాకర్ రెడ్డి సీతమ్మ నాయకులు జలంధర్ రెడ్డి, ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి ,చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి మాజీ చైర్మన్ లు ప్రతాప్ రెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఆభరణాలను భక్తులు దర్శించుకున్నారు. అక్కడి నుంచి నంబి వంశీయులు స్వామివారి ఆభరణాలు పెట్టెను తలపై ఉంచుకొని కాలినడకన బ్యాండ్ మేళాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ స్వామివారి ఆభరణాలను కొండపైకి చేర్చారు. అక్కడ అధికారులు స్వామివారి ఆభరణాలు పెట్టెను తెరిచి ఒక్కొక్క అభరణాన్ని లెక్కించి ఆలయ అర్చకులకు అప్పచెప్పారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీ కురుమూర్తి స్వామికి బంగారు ఆభరణాలు అలంకరించడంతో కాంచన గుహ స్వర్ణకాంతులతో పులకరించిం ది. సువర్ణ బూచితుడైన శ్రీ కురుమూర్తి స్వామిని కనులారా వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. స్వామి వారి ఆభరణాల ఊరేగింపుకు సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సి, ఎల్లయ్య ఎంపీడీవో సుధాకర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు పాలకమండలి సభ్యులు నాగరాజు, ఉంద్యాల శేఖర్, కమలాకర్, శ్రీధర్ రెడ్డి, భాస్కరాచారి, గౌని రాము, ఏ ,భారతి, రాఘవేంద్ర, , ఆచార్యులు పాల్గొన్నారు. అశ్వ వాహనంపై శ్రీనివాసుడు శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీ కురుమూర్తి స్వామి బుధ వారం అశ్వా వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు స్వామి వారి ప్రధానాలయంలో శ్రీదేవి భూదేవి సమే తుడైన స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి వేద పండితుల పూజల అనంతరం చిన్నచింతకుంట దాసులు స్వామివారి సేవను మోస్తూ మోకాల గుండు వరకు పల్లెక సేవ కొనసాగింది స్వామి పల్లకి సేవలో భక్తుల గోవింద నామస్మరణతో కురుమతి గిరులు పులకరించాయి.

# పామిరెడ్డిపల్లెలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

## - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**అమరచింత, మేజర్ న్యూస్:** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. బుధవారం అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డి పల్లె లోని రైతు వేదిక సమీపంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రాలలో రైతులందరూ వరి ధాన్యం విక్రయించాలని కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం రైతులు వరి ధాన్యం విక్రయించాలని కోరారు. సన్ నరకం 2320 రూపాయలు మద్దతు ధర ప్రకటించిందని, అలాగే సాధారణ రకం వరికి 2300 రూపాయలతో పాటు 500 రూపాయలు బోనస్ కలిపి ప్రభుత్వం చెల్లిస్తుందని 500 రూపాయలు చెల్లిస్తుందని వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తుందని అన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతులందరూ వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకుని వరి ధాన్యం విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి, కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీఎం శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి అరవింద్, సమైక్య మండల అధ్యక్షురాలు వెంకటమ్మ, గ్రామ అధ్యక్షురాలు శ్రీదేవి, పావని, రమా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, కౌన్సిలర్ ఎం. రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య, వెంకటరెడ్డి, మోహన్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుండగులను, పోలీసులకు పట్టించిన ప్రయాణికులు





**మద్దురు మెజర్ న్యూస్ :** మద్దూరు గ్రామ శివారు నిడ్జింత రోడ్ దగ్గర లో ఉన్న శివాలయం లో బుధవారము దుండగులు చోరీకి పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది స్థానికులు కథనం ప్రకారం శివాలయంలో విలువైన వస్తువులను దొంగలించి,అక్కడి నుండి మహబూబ్‌నగర్ ఆర్టీసీ బస్సులో వెళ్తుండగా కోయిలకొండ దగ్గర బసులోని ప్రయాణికులకు అనుమానం వచ్చి దుండగులను ప్రశ్నించగా, వాళ్ల దగ్గర విలువైన వస్తువులు దొరకడంతో వారిని పోలీసులకు పట్టించారు. చోరీకి పాల్పడ్డ దుండగులను మద్దూరు పోలీస్ స్టేషన్ తరలించారు ఈ విషయమై ఎస్సై రాంలల్ ను వివరణ కోరగా దొంగ తనానికి పాల్పడిన నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కొకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757